క్లుప్తంగా

నేడు మట్టి వినాయకుల పంపిణీ

వేములవాడ: వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు కమిషనర్ సంపత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎస్జీఎఫ్ క్రీడల్లో ప్రతిభ



బోయినపల్లి: మండలంలోని నర్సింగాపూర్‌లో ఇటీవల జరిగిన మండలస్థాయి అండర్–14, 17ఎస్జీఎఫ్ క్రీడల్లో కొదురుపాక హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి కబడ్డీ, వాలీబాల్, పరుగుపందెం, షాట్‌పుట్ తదితర ఈవెంట్లలో ప్రథమ స్థానంలో నిలిచారు. పోటీల్లో మొత్తం 37 మెడల్స్ సాధించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులను అభినందించారు. పీడీ శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



పరిశీలిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి ఫజిల్

వీర్నపల్లి: మండలంలోని శాంతినగర్ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించడానికి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఫజిల్ గురువారం రైతులతో కలసి పంట పొలాలలోకి వెళ్లారు. పంట నష్టం పై నివేదికలను పై అధికారులకు తెలియజేస్తానని అన్నారు.వీరితో రైతులు బానోత్ రాజునాయక్,భూక్య ప్రకాశ్, తిరుపతి, మల్లేశం,బాపురెడ్డి, కొమురయ్యలు ఉన్నారు.

పదవులు శాశ్వతం కాదు



తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న సంఘం సభ్యులు

వేములవాడరూరల్: పదవులున్నా లేకున్నా ప్రజల ప్రేమాభిమానాలే ముఖ్యమని వేములవాడ ప్యాక్స్ చైర్మన్, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. కేడీసీసీబీ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి వార్డులో గురువారం మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవుల కంటే మీ ప్రేమాభిమానాలే ముఖ్యమని, పదవులు శాశ్వతం కాదన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుడిసె మనోజ్ కుమార్, కార్యదర్శి తుమ్మల ప్రవీణ్, వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గుడిసె సదానందం, గుడిసె అనిల్ కుమార్, పురుషోత్తం, మహేందర్, మెట్ట ఆనంద్, నర్సయ్య, లింగాల మనోజ్, శంకర్, ఎల్లయ్య, రాజయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రోత్సవాలు భక్తితో నిర్వహించాలి

ముస్తాబాద్: హిందూ సంస్కృతి సంప్రదాయ రీతిలో గణేశ్ నిమజ్జనం నిర్వహించాలని శ్రీ శివకేశవ ఆలయ అర్చకులు హరీశ్ శర్మ అన్నారు. ముస్తాబాద్ శ్రీ కృష్ణయాదవ ఫంక్షన్‌హాల్‌లో గణేశ్ ఉత్సవ సమితి, డీజే నిర్వాహకులకు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ శర్మ మాట్లాడుతూ గణేశ్ నవరాత్రోత్సవాలను నియమ నిష్ఠలతో చేయాలన్నారు. సీఐ మొగిలి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను అందరూ గౌరవిస్తారని, భక్తి ప్రపత్తులతో ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. ఎస్సై గణేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ ఫోరం ఏర్పాటు



తంగళ్లపల్లి: మండలంలోని గోపాలరావుపల్లెలో సీనియర్ సిటిజన్ ఫోరం బీఆర్ఎస్ నాయకుడు మిరాల భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేశారు. భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వృద్ధులకు సముచిత గౌరవం ఇవ్వాలని కోరారు. వృద్ధుల సంఘం అధ్యక్షుడు సత్తు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు కల్లెపెల్లి కరుణాకర్ రెడ్డి, సభ్యులు మల్లా రెడ్డి, మిరాల రాజయ్య యాదవ్, కూతురి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

బోయినపల్లి: యువత చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై పృథ్వీధర్ గౌడ్ అన్నారు. మండలంలోని విలాసాగర్ హైస్కూల్ విద్యార్థులకు హెడ్‌మాస్టర్ బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి విద్యార్థులు కుటుంబ సభ్యుల కు వివరించాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వేములవాడరూరల్ : కేక్ కట్‌చేస్తున్న ఉపాధ్యాయులు



ఇల్లంతకుంట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్



కోనరావుపేట: ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థులు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

జిల్లావ్యాప్తంగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్ : బందనకల్ జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



బోయినపల్లి: మల్లాపూర్ పాఠశాలలో..



వేములవాడ అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్ శరత్‌కుమార్



ఎల్లారెడ్డిపేట: దుమాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



తంగళ్లపల్లి: సరస్వతి శుభోదయం స్కూల్‌లో వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



గంభీరావుపేటలో..



చందుర్తి: ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థులు



వీర్నపల్లి: గర్జనపల్లిలో..

ప్రజా సంఘాల నాయకులపై కేసులను ఎత్తివేయాలి

సిరిసిల్ల అర్బన్: పోడు భూముల పోరాటంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులపై ఉన్న అక్రమకేసులను ఎత్తి వేయాలని ప్రజాసంఘాల ప్రతినిధి మల్లారపు అరుణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. 50 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న భూమిలేని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే హక్కుపత్రాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రజా సంఘాల నాయకులు జాలపల్లి మనోజ్ కుమార్, కొమురయ్య, జింక పోశయ్య, నరేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌటె గణేశ్ గురువారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. గ్రామానికి అటు వైపు సిద్దిపేట జిల్లా పరిధి వరకు డబుల్ రోడ్డు, ఇటు సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారి ఉందని, రెండింటిని కలుపుతూ కొత్తపల్లి మీదుగా డబుల్ రోడ్డు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు గణేశ్ తెలిపారు.



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న గణేశ్

ఉచిత మెగా వైద్యశిబిరం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని కిషన్‌దాస్‌పేట ప్రభుత్వ పాఠశాలలో గురువారం సీహెచ్‌సీ వైద్య బృందం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 135 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేసి పలువురిని సీహెచ్‌సీకి తరలించారు. అనంతరం వైద్యసిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే చేశారు. కమ్యూనిటీ హెల్త్ వైద్యులు బాబు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో యునాని ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహించారు. వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ప ంపిణీ చేశారు. వైద్యాధికారి సామిని, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నీరటి తిరుపతి, ఫార్మసిస్టు శ్రీనివాస్, ఎస్‌ఎన్‌ఓ సరోజ, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న వైద్యసిబ్బంది

ధర్నాకు తరలిరావాలి

చందుర్తి: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 9న కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపటనున్న ధర్నాకు మధ్యాహ్న భోజన కార్మికులు తరలిరావాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్మికులు బిల్లులు ప్రతినెలా 5లోపు చెల్లించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. మండల కార్మిక సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, రేణుక, కౌసల్య, గడ్డం మల్లవ్వ, నర్సవ్వ, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంట: గ్రామాల్లో చెరువులు, కుంటలను ఆక్రమించి అక్రమ కట్టడాలను నిర్మించిన వారిపై హైడ్రా తరహా చర్యలు తీసుకోవాలని మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి ఆరోపించారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆక్రమ నిర్మాణాల ద్వారా వరదనీరు పంటపొలాల్లో చేరి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో చెరువుల, కుంటలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రసాద్, వీరేశం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ జమాల్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో సాంకేతికత

- డ్రోన్‌తో పంటలకు ఎరువుల పిచికారీ
- పోతుగల్ సింగిల్‌విండోలో రైతులకు అందుబాటులో డ్రోన్
- ఎకరం వరికి రూ.350 మాత్రమే



వరిలో డ్రోన్‌తో ఎరువుల పిచికారీ

ముస్తాబాద్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో ఉపయోగించుకోవడం పరిపాటి. కానీ యూరియా, డీఏపీ, క్రిమి సంహారక మందులను పిచికారీ చేసేందుకు తొలిసారిగా డ్రోన్‌ను ఉపయోగిస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పోతుగల్ సహకార సంఘంలో ఇఫ్కో కంపెనీ ద్వారా నానో డీఏపీ, యూరియాను పంటపొలాల్లో చల్లేందుకు డ్రోన్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సహకార సంఘానికి రూ.12లక్షల భారీ వ్యయంతో డ్రోన్ అందించింది. అలాగే రూ.2లక్షల వ్యయంతో ప్రత్యేకంగా ఆటోను తీసుకున్నారు. డ్రోన్ ఆపరేట్ చేసే సహకార సంఘం ఉద్యోగి నర్సింలుకు చెన్నైలో ఇఫ్కో ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇచ్చింది.


సమయం, డబ్బు ఆదా..

ముఖ్యంగా జిల్లాలో వరి, పత్తిపంటలే ఎక్కువగా సాగుచేస్తారు. ఈ నేపథ్యంలో నానో డీఏపీ, నానో యూరియా (లిక్విడ్)ను పిచికారీ చేసేందుకు ప్రత్యేకంగా డ్రోన్‌ను అందించారు. దీంతో ఎకరం పంటపొలంలో కేవలం 10 నిమిషాల వ్యవధిలో డీఏపీ, యూరియాను చల్లుతుంది. ఎకరానికి కేవలం రూ.350 మాత్రమే తీసుకుంటున్నారు. రైతులే యూరియా, డీఏపీ చల్లాలంటే అధిక ధరలతోపాటు పంటపొలాల్లోకి సంచులను తీసుకెళ్లడం ఇబ్బందే. డ్రోన్‌తో తక్కువ ధర, తక్కువ సమయంలో పొలంలో మందులను చల్లవచ్చు. పైగా పంటల దిగుబడి అధికంగా సాధించవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ప్రైవేట్ కంపెనీలు డ్రోన్ ద్వారా ఎకరానికి రూ.500 వసూలు చేస్తుండగా, సొసైటీలో రూ.350 మాత్రమే తీసుకుంటున్నారు.

రైతులకు అందుబాటులో

పోతుగల్ సింగిల్‌విండోలో రైతులకు ఆటో, డ్రోన్ వ్యవస్థ అందుబాటులో ఉంది. సొసైటీ పరిధిలోని 14 గ్రామాల్లో రైతులు డ్రోన్ సేవలను వినియోగించుకుంటున్నారు. ఎలక్ట్రిక్ ఆటోలో పొలాల వద్దకే డ్రోన్‌ను సిబ్బంది తీసుకువస్తారు. శిక్షణ పొందిన ఉద్యోగి తక్కువ సమయంలోనే పంట పొలాలకు డీఏపీ, యూరియా, ఫెస్టిసైడ్స్‌ను అందిస్తారు

అధిక దిగుబడి



రైతులకు వ్యవసాయంపై 260 రకాల సేవలను సొసైటీ ద్వారా అందిస్తున్నాం. అందులో భాగంగా మొదటిసారి యాంత్రీకరణపై దృష్టి సారించాం. ఇఫ్కో ద్వారా ఎలక్ట్రిక్ ఆటో, డ్రోన్ వచ్చాయి. పొలాల్లో తక్కువ సమయం, వ్యయంతోనే యూరియా, డీఏపీ చల్లొచ్చు.

– తన్నీరు బాపురావు, చైర్మన్, పీఏసీఎస్, పోతుగల్

డ్రోన్‌తో రైతులకు లాభాలు



సహకార సంఘంలో రైతులకు అందుబాటులో డ్రోన్లు ఉంచడం ఆనందంగా ఉంది. తక్కువ ఖర్చుతో డీఏపీ, ఎరువులను పొలంలో సులభంగా చల్లవచ్చు. సమయం ఆదా అవుతుంది. సంఘంలో రైతులకు డ్రోన్ సేవలు అందించడం గొప్ప పరిణామం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఉపయోగించుకోవాలి.

– కట్ట బాపురావు, రైతు నాయకుడు



సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. చిన్నపిల్లలు ఎవరైనా ఒంటరిగా వెళ్తుంటే దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. కుక్కలు బెడదను అరికట్టాలని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.

– దూస తిరుపతి, శాంతినగర్

సంప్రదించాల్సిన అధికారి : మీర్జా ఫసత్ అలీభేగ్, మున్సిపల్ కమిషనర్, సిరిసిల్ల. ఫోన్ నంబర్ : 98499 05879

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

పరిసరాల శుభ్రతపై కళాజాత

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని 20వ వార్డులో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తడి, పొడి చెత్త, పరిసరాల పరిశుభ్రతపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి, రైతు రుణమాఫీని అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్డు కౌన్సిలర్ సౌజన్య మహేందర్, టీమ్ లీడర్ శ్రీధర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

సిరిసిల్ల అర్బన్: వినాయక విగ్రహాలను అపరిశుభ్ర స్థలంలో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని సుంకోజు రమేశ్ చారి అన్నారు. పట్టణంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. వినాయక విగ్రహాలను తయారీ అనంతరం చంద్రంపేట, రగుడు, పెద్దూరు రోడ్డుకు ఇరుపక్కన విక్రయదారులు అపరిశుభ్ర స్థలంలో ఉంచుతున్నారని, గోదాంలలో భద్రపరిచే విధంగా చూడాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: సింగారంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, మల్లేశం ఉన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో గురువారం అంతంతమాత్రంగానే భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	04	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	34	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	04	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	03	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	12	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	26	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	34	448
పార్వతీపురం స్పెషల్	16	672
పార్వతీపురం సాధారణ	26	336

– వేములవాడ

కళాకారుల సమావేశం

వేములవాడఅర్బన్: పట్టణంలోని కళాకారుల విభాగం కార్యాలయంలో గురువారం కళాకారుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి అధ్యక్షతన జిల్లా ఉద్యమకారుల హడక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా వారాల దేవయ్య, జిల్లా కో కన్వీనర్‌గా బొడ్డు నారాయణ, మారుపాక శంకర్, మానువాడ లక్ష్మీనారాయణ, బుర్రి శంకరయ్య, కనపర్తి హన్మండ్లను నియమించినట్లు తెలిపారు. నేరెళ్ల తిరుమల్‌గౌడ్, బొజ్జ కనుకయ్య, బొడ్డు రాములు, శ్రీనివాస్, మారం ప్రవీణ్, గుమ్మడి రాజేశం, రవి తదితరులున్నారు.



సంక్షిప్త వార్తలు

- **ఉపాధ్యాయుల నిరసన**

తంగళ్లపల్లి: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండెపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు గురువారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ప్రతినెలా వేతనాలు ఒకటో తేదీన చెల్లించాలని, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేశ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బాలరాజు, అంజయ్య, శోభారాణి, రేణుక, జ్యోతి, సరిత, ప్రభాకర్, శివకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- **పేకాటరాయుళ్ల అరెస్టు**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ శివారులోని మైసమ్మ చెరువు వద్ద పేకాడుతున్న ఐదుగురిని గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఉషిక శ్రీనివాస్, జంగాపురం పరిశయ్య, అల్లె నర్సింలు, అల్లె ప్రదీప్, ఎడవల్లి రమేశ్‌ను అరెస్ట్ చేసి వారినుంచి 14,970 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై రమాకాంత్ తెలిపారు. అనంతరం వారిని తహసీల్దార్ రామచంద్రం ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై పేర్కొన్నారు.

- **విద్యార్థులకు అవగాహన**

తంగళ్లపల్లి: మండలంలోని మోడల్ స్కూల్‌లో గురువారం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నశాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మత్తు పదార్థాల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేశ్, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- **నిత్యావసరాలు పంపిణీ**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామ పరిధిలోని కల్యాణ్‌నాయక్ తండాకు చెందిన ధరావత్ లలిత- శంకర్‌నాయక్ నివాసముంటున్న గుడిసె బుధవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా, గురువారం తహసీల్దార్ రామచంద్రం బాధితులకు నిత్యావసర సరుకులు అందజేశారు. తాత్కాలికంగా వారు నివాసముండేందుకు గుడిసె ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య పేర్కొన్నారు.

- **సన్మానం**

కోనరావుపేట: జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌కు చెందిన కే. కొండల్‌రెడ్డి, కనగర్తి ప్రాథమిక పాఠశాలకు చెందిన అల్లం మధు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందారు. ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

గంభీరావుపేట: జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న మండలంలోని లింగన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన రాజిరెడ్డి, దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన రవిని ఆయా పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు గంగారాం, దేవయ్య, ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, రాజేశ్, శీలకుమార్, శ్వేతాకుమారి తదితరులు పాల్గొన్నారు.

- **మహిళల రక్షణ కోసమే షీటీం**

వేములవాడఅర్బన్: మహిళల రక్షణ కోసమే షీటీం పనిచేస్తోందని ఏఎస్సై సోన పేర్కొన్నారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో మహిళా శిశుసంరక్షణ ఆధ్వర్యంలో అవగహన కల్పించారు. విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై వివరించారు. సఖీ కోఆర్డినేటర్ రోజా, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

- **హైమాస్ట్ లైట్లు ప్రారంభం**

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లిలో చొప్పదండి ఎమ్మెల్యే సత్యం కేటాయించిన నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ ప్రారంభించారు. హరికృష్ణ, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మహేందర్, తదితరున్నారు.